సత్యవ్రతి శతకము

SL NO 658

13619

శ్రీరస్తు.

# సత్యవ్రతిశతకము

ఇది

శ్రీ శ్రీ శ్రీ

విజయనగర మహారాజావారి కాలేజిలో

నాంధ్రభాషోపాధ్యాయులగు

బ్రహ్మశ్రీ

భాగవతుల రామమూర్తిశాస్త్రులవారిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు 500 ప్రతులు.

Printed by P. Brahmananda Row,
at the Sujanaranjani Printing Works, & Published by
B. V. Bhagavata Sastry.

1918.

కాపీరైటు రిజిస్టర్డు.]

[వెల 6 అణాలు.

# పీఠిక

శ్రీమద్విజయరామ గజపతి మహారాజ పుత్రులును దిగంతవిశ్రాంతకీర్తులును, పవిత్రచరిత్రులును, అభినవభోజులును, శ్రీ విజయనగరపురాధీశులును నగు శ్రీ ఆనంద గజపతి మహారాజులుగా రొకానొక దినమున సమస్త విద్వజ్జన పరివృతమగు సభయందు "నానాతానంద సంశోభితులెవరు!" అని తమ పండితులనుద్దేశించి ప్రశ్నించిరి. పలువురు పలువిధములుగాఁ బ్రత్యుత్తరమీయ మహారాజులు "సత్యవ్రతియె" నిత్యానందమునందఁగలవాఁడని సభాసదులకు పండితులకు నానతిచ్చిరి. దానికొప్పుకొనువారందఱునంగీకరింప శ్రీవారు "సతతము సంతసమొందు సత్యవ్రతికిన్" అను నొక కంద పద్యపాదమును సమస్యగా నొసఁగి, మకుటముగా దానితో నొక శతకమును జెప్పవలసినదిగాఁ దమ యాస్థానపండితులను నితరులకును నాజ్ఞనొసంగిరి. నానావిధ సూరులు మరి పండితులు నాశతకములను వ్రాసిరని తెలియవచ్చెడిని ఆయాశతకములు శ్రీమహారాజులుంగారి యాస్థానమునందే పరీక్షింపఁబడి ఆయా కవిశ్రేష్ఠులు ప్రభువుగారిచే సన్మానమును బొందిరి. అందు నీ విధివశమున శ్రీ ఆనంద గజపతి మహారాజులుంగారు అకాలమృత్యువువాతఁబడి కీర్తిశేషులయిరి. మహారాజుల సంస్థానమున నీశతకము శ్రీమహారాజావారి ఆస్థానాస్థానపండితులగు శ్రీ భాగవతుల రామయ్యశాస్త్రిగారిచే రచియింపఁబడినది.

శ్రీవారు తండ్రిగారు వ్రాసిన గ్రంథములలో నిదియొకటి యగుటవలన నిది పదిలముగ నుంచి పోయినందున నిప్పుడు దానిని ప్రకటించి ప్రచురింపఁ గలిగినందులకు సంతోషించుచున్నాఁడను.

విజయనగరం.
18-7-18

ఇట్లు విధేయుఁడు,
భా॥ వేంకట భాగవత శాస్త్రి.

శ్రీరస్తు

# సత్యవ్రతిశతక ప్రారంభము

క॥ శ్రిత భక్తాభీష్టద న
న్నతవైరి గజాననా వినాయక యస్మ
త్కృతిపతికి నీదుకరుణన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్

౧ టిప్పణి॥ ఆశ్రయించిన భక్తుల కోర్కెల నిచ్చువాఁడవును నమ్రులగు శత్రువులు గలవాఁడవును గజవక్త్రుఁడవునగు నో గణపతీ సత్యవ్రతియైన నాకృతినాయకునకు నీదయచేత నెల్లప్పుడును సంతోషము గలుగుఁగాక యని కృతినాయకునకు నాశీర్వాదము । ఆశీర్వచనము! పద్యయా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్మను నాలంకారిక వచన ప్రమాణముంబట్టి ప్రబంధ విశేషంబైన యీశతకాదని నాశీర్వచనంబు చెప్పంబడియె । సత్యవ్రతికిని శ్లో సత్యమును వ్రతము కలవానికని కర్మధారయగర్భితమగు మత్వర్థకప్రత్యయాంతము । బహువ్రీహియయ్యెనేని నసంప్రయోజ్య దుర్వారంబై సత్యవ్రతునకని ప్రాప్తించి సందోషంగాంబగును । ముందు ప్రతిపద్యమునందు నిట్లూహించునది । ఇచట ఎసంగున్ అనుపదము కృతికర్తచే నాశీర్వాదమందు నన్వయింపంబడినది । తద్ధర్మ లచ్చుల సంభావనా సంప్రశ్న సాపేక్ష వర్తమాన భావ్యర్థాదులందు పదగ్రాహ్యంబులుగాన తద్ధర్మానులందు లొట్టగునను బాలవ్యాకరణ సూత్రముచే నిచట నాశీరర్థకమగు లొట్టు ॥ కృతినాయకుని నామంబు శతకాంత పద్యంబులం జూపబడెను॥

క॥ అతుల శ్రుత్యాది కళా
తతి దానధురీణ దీనతారణనిపుణా
కృతినాయకునకు హయముఖ ॥స॥ ౨

౨ టీ॥ అతుల=ధురీణ॥ సాటిలేని వేదములు మొదలయిన విద్యాసమూహము నిచ్చుటయందు సామర్థ్యము కలిగినవాఁడవును. జ్ఞానహీనతచే దీనులగు జనులను దరింపఁజేయుటయందు నేర్పరివగు నో హయగ్రీవమూర్తీ సత్యవ్రతియగు కృతినాయకునకు నెల్లపుడు నానంద మతిశయించుఁగాక యని ద్వితీయ మంగళము ॥

క॥ ఋత మను తరిచేతన్ వి
స్తృతసంసృతి యనుమహాంబుధిని దరియింపన్
కృతియగు సుమహానుకృతికి ॥స॥ 3

3 టీ॥ ఋతమను తరిచేతన్=సత్యమనెడు నావచేత । విస్తృత సంసృతి యను మహాంబుధిని=విశాలమయిన సంసారమనియెడు మహాసముద్రమును- తరియింపన్=దాటుటకు- కృతియగు సుమహానుకృతికిన్=నేర్పుగల గొప్ప పుణ్యాత్ముఁడగు సత్యవ్రతికి నెప్పుడును సంతస మతిశయించునని యర్థము- ఇచ్చటఁ దాచ్ఛీల్యార్థమునందు క్రియాపదమునకుఁ బ్రయోగము ఇచట సంసారమును సముద్రముగాను సత్యమును నావగాను రూపించుటవలన రూపకాలంకారము ॥ విషయ్యభేదతాద్రూప్యరంజనం విషయ స్యయత్- రూపకంత త్త్రిధాధిక్యన్యూ నత్వానుభయోక్తిభిః అనిలక్షణము ॥

క॥ ధృతిమతి మితిలేకిడి యా
కృతినతినతిఁ బూనినుతికి ఋతము తగునటం
చతికృతిత మెరయఁ బలికిన ॥స॥ ౪

౪ టీ॥ మనస్సునందు మితిలేని ధైర్యముంచి, యాకారమందు మిగుల వణఁకువఁజూపి, సత్యము పొగడ్తకుఁ దగినదని యనుకొనుచు, మిక్కిలి నైపుణ్యముతో వచ్చియించనేని సత్యవ్రతునకు సంతస మెసంగునని యర్థక్ర ము- అనఁగా సత్యము పలుకునపుడు మిగుల ధైర్యము, విధేయతయు, తన్మాహాత్మ్య జ్ఞానమును గలిగియుండవలయునని భావము॥ ఇచటఁ బలుమారు తకారమునకా వృత్తి గలిగినదిగాన వృత్త్యనుప్రాస మనియెడు శబ్దాలంకారము॥ ఏకద్విప్రి భృతీనాంతు వ్యంజనానాం యదాభవేత్- పునరుక్తి రసౌనామ వృత్త్యను ప్రాస ఇష్యతే॥అనిలక్షణము ॥

క॥ రతనములనరుల నడుమఁ
గతిగలిగి రహింపఁజేయు కనకము కరణిఁ
బుతము సుగుణాళితోడ వన ॥స॥ ౫

౫ టీ॥ మణిమాలికామధ్య మందమరి యామణులం బ్రకాశింపఁజేయు సువర్ణముపలె సత్యము సుగుణ పరంపరకు నగవలెఁ బ్రకాశింపఁజేయునని వ్యవహరింపఁబడుచుండఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము- ఇందలంకారముపమ॥ ఉపమాయత్ర సాదృశ్య లక్ష్మీరుల్ల సతిద్వయోః- అనిలక్షణము ॥

క॥ చ్యుతిరహితసత్యలపిత
వ్రతమతియై నృత్త గీత వాద్యమ్ములతో
శతమఖు సన్నిధి వడసిన ॥స॥ ౬

౬ టీ॥ చ్యుతి=మతియై॥ భ్రంశములేని సత్యభ్రిధానమయిన వచనములయందు నియమముగల మనస్సుగలవాఁడై నృత్త గీత వాద్యములతో దేవేంద్రసన్నిధానమును బొందనేని సత్యవ్రతికి సంతస మెసంగునని యర్థము

అనఁగా ధర్మప్రమాదములు లేకుండ సత్యవ్రతమును జరిపినయెడల దేవతలు మెచ్చి వానిని నృత్తగీతాది మంగళ వాద్యములతో దేవేంద్రుని యధాస్థానమందుంచెదరని తాత్పర్యము ॥

క॥ నుతిఁగను కబ్బమునన్సుక
వి తనదు కవితాచతురత విరచిత సదలం
కృతులను ముద మొందునటుల ॥స॥ ౭

౭ టి॥ సుకవి, నుతిఁగను కబ్బమునన్=పొగడఁ దగిన కావ్యమందు,- తనదు=తులను=తనయొక్క కవిత్వచమత్కారముచేత రచియింపఁబడిన మంచి యలంకారములచేత, ముద మొందునటులన్=ఆనందించునట్లు సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥ ఇచట మంచికవీశ్వరునికిని సత్యవ్రతికిని నానందాతిశయరూపమయిన సామ్యము వర్ణింపఁబడినది కావునఁ బూర్ణోపమాలంకారము ॥

క॥ పతిపరదైవత మనియెడు
మతిగలిగి నటించు సతివ మానితపతిభ
క్త్యతిశయమెంతను నటులన్ ॥స॥ ౮

౮ టి॥ మగనికంటె నన్యుఁడు దేవుఁడు, లేఁడనియెడు బుద్ధికలిగి ప్రవర్తించుచున్న స్త్రీయొక్క పాతివ్రత్యమహిమ, సత్యమహిమ కంటె పెద్దదికాదనియెడు వాదుక లోకమందుఁ గలుగునట్లు సత్యవ్రతికి సంతసమెసంగునని భావము.

క॥ సుతలమ్మునఁ బడినం బ ।
ర్వత శిఖరమునందుఁ గూలివ్రియ్యలు గనినన్ ।
ఋతమువ్రతమ్మగఁ బూనన్ ॥స॥ ౯

౯ టీ॥ సత్యవంతుఁడు తాను పాతాళమందుఁ బడినను, పర్వత శిఖరమందుఁబడి ముక్కలయినను, సత్యమును నమ్మి విడువనియెడల నట్టి సత్యవ్రతికి సంతసమొసంగునని యర్థము॥ అనఁగాఁ గష్టములెన్ని సంభవించినను సహించి పట్టుదలతో సత్యము విడువఁగూడదని భావము.

క॥ వితత ప్రతిఘావిలస ।
ద్ధృతిచణ హర్యక్ష నఖరదీర్ణేభ శిర ।
స్స్థితి మద్వృజినాళికిఁ దగ ॥స॥ ౧౦

౧౦ టీ॥ వితత...ళికిన్=వితత=విశేషమయిన-ప్రతిఘా=కోపముచేత-విలసత్=ప్రకాశించెడు-హృతిచణ=చంపుటనుదెలిసిన-హర్యక్ష=సింగముయొక్క-నఖర=గోళ్లచేతను-దీర్ణ=చీల్పఁబడిన-ఇభ=ఏనుగుయొక్క-శిరః=తలయొక్క-స్థితిమత్=స్థితివంటి స్థితికలిగిన-వృజినాళికిన్=పాపరాశి కలిగినట్టి సత్యవ్రతికి సంతసము తగనొసంగునని యర్థము॥ అనఁగా సింహము మిగులకోపము గలదియై యేనుఁగు కుంభస్థలమును తనగోళ్ళచేత నెట్లుచీల్చునో యావిధముగా సత్యవ్రతి పాపరాశిని భంజించి సంతసించునని భావము.

క॥ అతులప్రతిభా భ్రమరా ।
హృత దుష్క్రిమి బంధురాత్మతాప్తిం బలె దు ॥
ష్కృతిని సుకృతిగం జేయుట ॥స॥ ౧౧

౧౧ టీ॥ అతుల...ప్తింబలె॥ సాటిలేని ప్రతిభగల భ్రమరముచేత సంపాదింపబడిన చెడుపురుగుయొక్క భ్రమరతాదాత్మ్యప్రాప్తివలెఁ బాపాత్ముని బుణ్యాత్మునిగాఁ జేయుటచేత సత్యవ్రతికి సంతసమొసంగునని యర్థము॥ అనఁగా తుమ్మెద యేపురువునైనం దెచ్చి తనయోంకారమహి

ముచేఁ దనజాతిపురువుగాఁ జేయు ననెడు భ్రమరకీట న్యాయరీతి ననుసరిం
చి సత్యవ్రతి యెట్టిపాపాత్ముఁడైనను దన సత్య మహిమచేతఁ బుణ్యాత్ముని
గాఁజేసి సంతసించునని భావము॥ అలంకారముపమ॥

క॥ ఋత శుంభద్దంభోళి ।
క్షత వృజిన మహీధ్ర విపుల గండశిలా నం ।
హతి దూరీకరణంబున ॥న॥ ౧౨

౧౨ టీ॥ ఋత...ణంబునన్ ॥ సత్యమనెడు వాడియైన వజ్రాయుధ
ముచే ఖండింపఁబడిన పాపమనియెడు కొండయొక్క విరివియైన బండరాల
సమూహము నెగియఁజిమ్ముటచే సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥
అనఁగా వజ్రాయుధముచేఁ దెగఁగొట్టబడిన కొండలపొది బండరాలవలె
సత్యమహిమచేఁ బాపరాశిని నశింపఁజేసి సత్యవ్రతి సంతసించునని భావము॥
ఇందలంకారము రూపకము లక్షణము చెప్పఁబడినది॥

క॥ వితతాంహోగాఢతమ ।
ద్ధతమఃపటలీ విజృంభణాపహరణ మహో ।
ద్యుతిమద్భాస్కరునకు మది ॥న॥ ౧౩

౧౩ టీ॥ వితత...స్కరునకున్ విశాలమయిన పాపమనెడు గాఢాంధ
కారసమూహ వ్యాప్తి నపహరించుటయందు నెక్కుడు తేజముగల సూర్యుఁ
డైనట్టి సత్యవ్రతికి మనమునందు సంతసమెసంగునని యర్థము॥ అనఁగా
సూర్యుఁడు దట్టమయిన చీఁకటిని నశింపఁజేసి జగమునకు వెలుతురునిచ్చునట్లు
సత్యవ్రతి తన పుణ్యమహిమచేత దుష్కృత నిర్మూలనంబొనర్చి సుఖియిం
చునని భావము॥ అలంకారము రూపకము॥

క॥ క్రితుభుక్తటినీ నీరాం।
చిత పుణ్య విశేషభూతిజీవితహారమా।
చిత్రిందలఁవ బుత్తము గావున ॥స॥ ౧౪

౧౪ టీ॥ సత్యము న్యాయమున నాలోచింపఁగా క్రితు=హారము దేవతానదియైన గంగయొక్క నీటియందొప్పెడు పుణ్యవిశేషముయొక్క యావత్సంపద నపహరించునది యగును గావున సత్యవ్రితికి సంతసమెసంగు నని యర్థము॥ అనఁగా గంగా జలమహిమ సత్యమహిమకు సరికాదని భావము ॥ అలంకారము స్వభావోక్త్యతిశయోక్తులకు సందేహసంకరము ॥

క॥ శతధృతి నిర్మిత లోక।
త్రితయ సముల్లసిత నిఖిల ధీరవరేణ్య।
శ్రిత సుగుణధామునకు వే ॥స॥ ౧౫

౧౫ టీ॥ బ్రహ్మచే నిర్మింపంబడిన ముల్లోకములయందుఁ బ్రకాశించెడు సర్వపండిత శ్రేష్ఠులచే నాశ్రయింపఁబడిన సుగుణములకునికి పట్టయిన సత్యవ్రితికి వేగముగా సంతసమెసంగునని యర్థము ॥ అనఁగా సత్యవ్రితిని సర్వసుగుణములు నాశ్రయించునని భావము ॥ ఇందలంకారము సంబంధాతిశయోక్తి ॥సంబంధాతిశయోక్తిస్స్యాదయోగయోగకల్పనం॥అని

క॥ కతిపయజను లిహపరములు।
మతిఁగోరి మహానుభావ మహితులగుటకుఁ।
గతమగు సత్యముగావున ॥స॥ ౧౬

౧౬ టీ॥ కొందరు జనులు ఐహికాముష్మిక సుఖములను మనసునందుఁగోరి గొప్పమహిమ గలవారగుటకు సత్యము హేతువగును గాన సత్యవ్రితికిసంతసమెసంగునని యన్వయము ॥

క॥ క్షితితల సమస్తలాభో ।
చ్ఛ్రితులగుట తలంపవిమల చిత్తమానసనా ।
స్తుతి హేతుసత్యమున నన ॥స॥ ౧౭

౧౭ టీ॥ ఆలోచింపఁగా జనులు లోకమందుఁగల సమస్తలాభముల చేతనున్నతిఁగాంచుట యెల్లపుడును స్తోత్రార్హమయిన సత్యముచేతనేయని యనుచుండఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని సంబంధము॥

క॥ శ్రుతసమితి మఱియుశ్రుతిసం ।
హతియును శ్రుత్యంచలోక్తి హర్షమొసంగన్ ।
బ్రతికావు సత్యమునకనం ॥స॥ ౧౮

౧౮ టీ॥ సంతోషము కలుగఁజేయుట విషయమై శాస్త్రసమూహముగాని వేదసమూహముగాని, మఱియువేదాంత వచనములుగాని సత్యమునకు సమానములుకావు గావున సత్యవ్రతికి సంతసమెసంగునని తాత్పర్యము॥ సంతోషహేతువు లన్నిటికంటె సత్యమెక్కుడని భావము॥

క॥ ప్రతిపాలనాది కృత్య
ప్రతతిం జక్కంగఁజేసి ప్రాజ్ఞతఁజెందన్
ఋతము గతిగాన నృపతికి ॥స॥ ౧౯

౧౯ టీ॥ రాజునకు భూపరిపాలనాది రాజతంత్రములన్నిటిని జక్కపఱిచి గౌరవమును బొందుటకు సత్యమే యాధారముగాన సత్యవ్రతికి సంతసము వర్ధిల్లునని యర్థము॥

క॥ కృతికర్తలార స్వవచో
మృత ధారాపాతపూత మేదినులారా
హృతదోష నిచయులారా ॥స॥ ౨౦

౨౦ టీ॥ స్వకీయమయిన వచనములనెడు నమృతధారాపాతముచేతఁ బవిత్రము చేయఁబడిన భూమండలముగలవారును, నిరసింపఁబడిన సర్వపాపములును గలవారునగు గ్రంథకర్తలారా సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము॥ నవరస రసికులయిన మహాకవులకు నిరంతరానందము కలిగి యుండినను శాశ్వతానందము సత్యమువలనఁ సంభవించుఁగాన సత్యవంతుల రగుఁడని భావము॥ ఇందు వచోమృతమనుచో రూపకాలంకారము॥

క॥ ఘృతముఖ హవిరాహుతిచే
హుతభుజు నర్చించి యగ్నిహోత్రియునై నూ
నృతమూన నొప్పఁగానస్ ॥స॥ ౨౧

౨౧ టీ॥ ఆజ్యాదిహవిర్దానముచేత నగ్ని నారాధించి సోమయాజియైనను సత్యము గలిగియున్న పూజ్యుండగును అదిలేనిచోఁ బూజ్యుఁడుకాఁడు గాన సత్యవ్రతికి సంతసమతిశయించునని భావము॥

క॥ ఇతిహాస వేదశాస్త్ర
ప్రతిభా ప్రతిభాసమాన ప్రఖ్యాతి లస
న్మతులకుఁ బోలె సన్మనమున ॥స॥ ౨౨

౨౨ టీ॥ ఇతిహాస వేదశాస్త్రములయందలి బుద్ధివిశేషముచేత మిగులఁ బ్రకాశించెడు కీర్తిచేత విరాజమానమయిన ప్రజ్ఞగలవారికివలె సత్యవ్రతికి మనమునందు సంతసమెసంగునని యన్వయము॥ ఇతిహాసాది గ్రంథభావనాపరిక్వబుద్ధులగు పండితులతోడ సత్యవ్రతికి సామ్యము వర్ణితంబగుటంజేసి యిచట నుపమాలంకారము॥

క॥ శతమఖ సమ్మిత్రుఁడైనం
గృతవివిధోత్కృష్ట కర్మకీర్తితుఁడయ్యుం
గతముగతి కిదియె కావున ॥స॥ ౨౩

౨౩ టీ|| పలువిధములయిన పుణ్యకర్మల నాచరించుటచేఁ బ్రసిద్ధి నొంది దేవేంద్రునితో సమానుఁడైనను ముక్తిమార్గమునకు సత్యమే కారణముగావున సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము|| ఇచట నుత్కృష్ట కర్మలన్నిటికంటె సత్యమందు విశేషము వర్ణింపంబడియెఁ గావున వ్యతిరేకాలంకారము|| వ్యతిరేకో విశేషశ్చేదుపమానోపమేయయోః అని లక్షణము||

కం|| రతనాలపోఁగువు సత్యం
బతులంబగు బీజమవనియమలత కెల్లన్
సుతపస్వికిఁ బెన్నిధి యన ||స|| ౨౪

౨౪ టీ|| సత్యము నవరత్నములరాశి వంటిది ప్రపంచమందుఁగల పావనత్వమున కంతకును మూలకారణమయిన బీజమువంటిది మంచి తపశ్శాలికిఁ బెద్దనిధానమువంటిది యని లోకవ్యవహారము గలిగియుండ సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము|| ఇచట సత్యమందు రత్నరాశ్యాదివస్తుపరంపరారోపమువలన మాలారూపకాలంకారము||

కం|| ఇతపతియైన నృపతి కడు
మతికరియైనం బ్రతాప మాన్యుండైనం
బతయాళుతఁ గనుఁ గొల్లరి ||స|| ౨౫

౨౫ టీ|| అసత్యవాది పరోపకారశీలుఁడైనను మఱియు మిగుల మృదుస్వభావముగలవాఁడైనను, శక్తిసంపన్నుండైనను బ్రహ్మానందానుభవవిషయమై పతనస్వభావమును బొందునుగాన సత్యవ్రతికి సంతసమెసంగునని భావము||

కం|| జతనమున నాచరింపఁగ
జతమై నరుఁబ్రోచు సత్యసంగతి యెపుడున్
జితము జగంబతనికి నా ||స|| ౨౬

౨౬ టీ॥ ప్రయత్నముతో నాచరింపఁగా సహాయమై సత్యమెల్లప్పుడును మనుజుని రక్షించును అట్టివానికి లోకమందసాధ్యమెద్దియును లేదు అనెడువాడుక కలుగుచుండఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని సంబంధము॥

క॥ ప్రతిలోమ కర్మసముదయ
మతివేగ మడంచి సుపథ మందఁగఁ జేయన్
బ్రతిభువు సత్యము గావున ॥స॥ ౨౭

౨౭ టీ॥ సత్యము మనుజునకుఁ బ్రతికూలమైన సర్వదుష్కర్మములను నశింపఁజేసి యనుకూలమయిన త్రోవను నడిపించుటకుఁ (జామీన్దారు) మధ్యవర్తిగానున్నదిగాన సత్యవ్రతికి సతతము సంతసమెసంగునని సంబంధము॥

క॥ హుతభుగ్జ్వాలా మాలా
హుత తూలము భాతిఁ బాతకోత్కర మడపన్
ఋతమే మూలము గావున ॥స॥ ౨౮

౨౮ టీ॥ అగ్నియొక్క మంటల సమూహమందు హోమము చేయఁబడిన దూదివలెఁ బాపరాశి నశించుటకు సత్యమే మూలముగావున సత్యవ్రతికి సతతము సంతసమెసంగును॥ ఇందర్థాలంకారముపమ- శబ్దాలంకారము వృత్త్యనుప్రాసము॥

క॥ కుతిలపడ కెల్లవేళల
ద్రుతగతిఁ గూర్పంగ ఋతము రుచిరహృదయమం
దతి తోషమొసఁగుఁ గావున ॥స॥ ౨౯

౨౯ టీ॥ శ్రమనొందక సర్వకాలముల యందును త్వరితముగాఁ జక్కని మననునందు సత్యము చేర్పఁగా మిగులసంతోషము నిచ్చును గావున సత్యవ్రతికి సంతసమెసంగును॥

క॥ ప్రతిపచ్ఛశశిరేఖా కృతిఁ
బ్రతిదినమెచ్చింపఁ జేయుఁ బ్రాక్తన సుకృత
వ్యతికరము గాన సత్యము ॥స॥ ౩౦

౩౦ టీ॥ సత్యము, నరునియొక్క పూర్వజన్మ సంచితమయిన పుణ్యరాశిని శుక్లపక్షపుఁ జంద్రునియొక్క కళవలె నానాటికి వృద్ధిఁబొందించును గాన సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము ॥

క॥ అతిథి శతసత్క్రియా వి
స్తృత జప హోమోపవాసతీర్థాటనముల్
వ్రతి కావుగాన దీనికి ॥ స ॥ ౩౧

౩౧ టీ॥ అనేకులైన యతిథులయొక్క పూజయు, విస్తారమైన మంత్రజపము, హోమము, ఉపవాసము, తీర్థయాత్రయు నీపుణ్యకార్యములు సత్యవ్రతమునకు సరియైనవి కావు కాఁబట్టి సత్యవ్రతికి సంతసమెసంగునని భావము ॥

క॥ శతకోటి యాతనా ప
ర్వత రాశికి మానసోత్సవ దివిజ తరువు
న్నతీ హేతువిదియ కావున ।స॥ ౩౨

౩౨ టీ॥ ఈసత్యవ్రతము కష్టములనియెడు కొండలపిండునకు వజ్రాయుధము వంటిది । మనస్సంతోషమును బుట్టించుటకుఁ గల్పవృక్షము వంటిది । సర్వోచ్ఛ్రగా నుండుటకుఁ గారణమయినది । కావున సత్యవ్రతికి సంతసమెసంగును ॥ ఇందలంకారము పరంపరితరూపకము ॥

క॥ కతకరజము సలిలాంత

గతదోషము నపనయించు కరణిని నరు దు-

ష్కృత హారిగాన సత్యము । స ॥ 33

33 టి॥ ఇందుగు జిగురు నీళ్ళలోఁబడి నీటిని దేటపఱుచునట్లు సత్యము నరుని పాపమునుబోఁగొట్టును గావున సత్యవ్రతికి సంతసమెసంగును । ఉపమాలంకారము ॥

క॥ సుతలమున నమరి యతిభర

ముతలంబూనుట తలంప భుజగేంద్రు నకుఁ-

బుతము ప్రధానమ్ము గావున । స ॥ 34

34 టి॥ వాసుకి, పాతాళమున నమరి యధికమగు భూభారమును దలను ధరించుటకుఁ గారణము సత్యముకంటె వేఱులేదు కాఁబట్టి సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము ॥శ్రు॥ సత్యేన వాయురావాతి సత్యేనాదిత్యోరోచతే - ఇత్యాది శ్రుతిప్రమాణమును బట్టి ప్రపంచ ప్రతిష్ఠకు సత్యమె మూలమని తాత్పర్యము ॥

క॥ ఉతములయి భువనమ్ములు శ్రీ

పతిమేనం బూనఁబడుట పరికింపఁగ సం

చిత సత్యమహిమ గావున । స ॥ 35

35 టి॥ చతుర్దశ భువనములును బ్రళయమందు శ్రీహరివారి శరీరమందు దనుస్యూతములై ధరియింపఁబడుట తలంపఁగాఁ జిరసంచితమయిన సత్యమహిమ చేతనే కావున సత్యవ్రతికి సతతము సంతస మెసంగునని యర్థము ॥ ఇందుకుఁ బ్రమాణము ముప్పదినాలుగవ పద్యమందు వ్రాయఁబడిన శ్రుతియే ॥

క॥ చ్యుతినొందక దివినుందురు
సుతపస్వులు సత్యసంగ శోభితులై స
చ్చ్రుతిమూలము గావున నిది । స ॥ 36

36 టీ॥ యోగ్యులైన తపశ్శాలులు సత్యసంసర్గచేత నొప్పుచున్నవారై పునరావృత్తి రహితమయిన యుత్తమలోక సుఖము ననుభవించెదరు। ఈయంశము మంచివేదప్రమాణము గలది కావున సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము ॥శ్రు॥ సత్యేనసువర్గాల్లోకాచ్చ్యవంతే । అని శ్రుతిప్రమాణము ॥

క॥ అతిరభస వృత్తి లోకా
దృత వృత్తులు స్వీకరించు ధీరుఁడు ధరసూ
నృత మెద విడువఁడు గావున । స ॥ 32

32 టీ॥ మిక్కిలి త్వరితముగా లౌకికవ్యవహారములం జక్కబెట్టు విద్వాంసుఁడు సత్యమును మనమునందు ఋజువఁడుగాన సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము ॥ అనఁగా నిహలోకముతో సంబంధించిన పనుల నెంతత్వరితముగాఁ జేసినను ప్రాజ్ఞుఁడు సత్యమునకు భంగములేకుండ నడుచునని భావము ॥

క॥ శ్రుతి గోచరార్థసంభా
విత ధర్మచయంబు తోడ వెసఁ బోల్పఁగన
న్నుత సూనృత మెక్కుడనఁ । స ॥ 3౮

3౮ టీ॥ వేదార్థ ప్రతిపాదితము లయిన సర్వధర్మముల తోడను సత్యమును సరిపోల్పఁగా సూనృతమే యెక్కుడని శ్రీమహా భారతాది గ్రంథములు చెప్పుచుండఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని భావము ॥

క॥ పిత్రురాష్ట్రకూజ దేవ
వ్రత చంద్రమతీ ప్రియాదిరాజన్యులు స
త్యతఁ గనినెగడిరి గావున । స ॥ ౩౯

౩౯ టీ॥ ధర్మరాజు, భీష్ముఁడు, హరిశ్చంద్రుఁడు, మొదలయిన రాజశ్రేష్ఠులు సత్యమందు దృఢచిత్తము గలవారై ప్రసిద్ధిని బొందిరి గాన సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము ॥

క॥ శ్రితసత్య మానవాశ్రిత
మతి దుష్కృత జలదముదుప మారుతము క్రియన్-
స్థితినొందు బ్రుతము గావున । స ॥ ౪౦

౪౦ టీ॥ సత్యవంతులైన జనుల మనస్సంబంధ మయిన పాపములనెడు మేఘములను దూలఁగొట్టుటకు గాలివలె సత్యము స్థిరమైయుండును గాన సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము । ఇందలంకారము రూపకానుప్రాణితమయిన యుపమ ॥

క॥ మతిగలవారికి నెల్లర
కతిముద మొదవంగఁ జేయు నసదృశ సుగుణ-
ప్రతతి విభాసిత మతికిన్ । స ॥ ౪౧

౪౧ టీ॥ బుద్ధిమంతుల కందఱకును మిగుల సంతోషకరమయిన యసమాన సుగుణ సమూహముచేతఁ బ్రకాశించెడు బుద్ధివిశేషముగల సత్యవ్రతికని యన్వయము ॥

క॥ ధృతిచే విమలతపస్సం
తతిచే విద్యావివేకధనసంపదచే
సతత ఖ్యాతులచేతన్ । స ॥ ౪౨

౪౨ టీ॥ ధైర్యముచేతను, నిర్మలమైన తపస్సమూహము చేతను, విద్యవలనఁ గలిగెడు తెలివిచేతను, ధనసంపదచేతను, మఱియు నెడతెగని యశస్సులచేతను సత్యవ్రతికి సంతసమొసంగును ॥ మీఁదఁ జెప్పిన గుణము లన్నియు సత్యవ్రతుని నాశ్రయించునని భావము ॥

క॥ శ్రితజన పోషకుఁడై భువి
నుతికెక్కి పరోపకరణ నుతచరితుఁడునై -
కృతమతి యగునృపు కంటెన్ । స ॥ ౪౩

౪౩ టీ॥ ఆశ్రితజనులను బోషించువాఁడై జగమునందుఁ బ్రతిష్ఠ వడసి పరుల కుపకారము చేయుటయందు బుద్ధిగలవాఁడై కృత్యాకృత్య వివేకముగల భూపాలుని కంటె సత్యవ్రతికి సంతస మతిశయించు నని యర్థము ॥

క॥ పితృమాతృ విపులపూజా
యుత మానసుఁడై యొసంగి యూర్ధ్వన్ పరిస్ఫృతో-
న్నత కీర్తిగల్గు వానికి । స ॥ ౪౪

౪౪ టీ॥ తల్లిదండ్రుల నారాధించుట యందు మనసు గలవాఁడై యత్యుచ్ఛ్రగాఁ బ్రసరించిన కీర్తిగలవానికిని, సత్యవ్రతికిని సంతసమొసంగు నని యర్థము ॥ ఇచట నలంకారము, ఉత్కృష్ట సమీకరణ రూపతుల్య యోగిత ॥ గుణోత్కృష్టైస్సమీ కృత్యవచోస్యాతుల్య యోగితా । అనిలక్ష ణము

క॥ శతదళ మిళదళిసముదయ
రుతమధురము లగు పలుకు లురుబుధయుతములై -
శ్రుతి రుచిగఁ బలుకఁ బడినన్ । స ॥ ౪౫

౬౫ టి॥ పద్మములయందుఁ గూడికొనియున్న భ్రమరసముదాయముయొక్క ఝుంకారములవలె మధురములయిన పలుకులు సత్యముతోఁ గూడినవై చెవులకింపగు. నటుల వక్కాణింపఁ బడెనేని సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము ॥

క॥ సితతారాగణ సమలం
కృత ఖతలాంతర్విరాజదింద్వాకృతి సూ
నృతి మధ్యఁగ్రాలె నేనియు। స॥ ౬౬

౬౬ టి॥ తెల్లని నక్షత్రరాశిచేఁ గప్పఁబడిన యాకాశమధ్యమందు వెలింగెడు చందమామవలె సత్యవంతుఁడు నడుమఁ బ్రకాశించెనేని సత్యవ్రతికి సతతము సంతసమెసఁగునని యర్థము ॥ ఇచ్చట నలంకార ముపమ ॥

క॥ శితధారాధార మహో।
శతధార విఖండితాద్రి శకలాకృతి సూ।
నృతముననన్నృతముఁ గూల్చిన । స ॥ ౬౭

౬౭ టి॥ వాడియైన యంచుల కాధారమైన గొప్ప వజ్రాయుధముచేఁ దెగఁగొట్టఁబడిన పర్వతశకలములవలె, సత్యముచేత నసత్యమును నాశము నొందించిన యెడల సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥ ఇచ్చట నుపమాసంభావనములకు సంసృష్టి॥ సంభావనం యదీత్థంస్యాదిత్యూహోఽన్యస్యసిద్ధయె। అని లక్షణము॥

క॥ హృతసర్వ గుణశ్రీకిన్।
సుతహిత బుధవిప్రవర్య సూక్ష్మోన్మయ గుణ।
ప్రితతి సమబుద్ధి శాలికి। స॥ ౬౮

౪౮ టీ॥ స్వీకరింపఁబడిన సమస్త సుగుణములయొక్క సంపద గల వాఁడును స్థూలసూక్ష్మాది సర్వప్రాణికోటియందును సమబుద్ధి కలవాఁడు నగు సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥ సత్యవ్రతి సర్వసముఁడనియును సర్వసుగుణాశ్రయుఁడనియును భావము॥

క॥ వివిధ బహువాగ్ఝరీయుతు ।
లతులిత దోషప్రపంచ హర్షిత చిత్తుల్ ।
క్షితినుంట లాభ మెయ్యది। న ॥ ౪౯

౪౯ టీ॥ అనృతములయిన బహు భాషలు గలవారును, సాటిలేని యనేక దుర్గుణములు గలిగి సంతసించువారును నగు జనులు లోకమందుండుట వలన లాభమెద్దియును లేదు. లోకోపకారియయిన సత్యవ్రతికి సంతసమెసంగుగాక యని యాశీర్వాదము॥

క॥ అతిమానుష మత్యద్భుత ।
మతిమోద ప్రదమునగుచు నమరు నడువడిన్ ।
గుతుక మొనరించు వానికి । న ॥ ౫౦

౫౦ టీ॥ మానుషశక్తికి లోఁబడనిదియును, మిగుల నాశ్చర్యకర మయినదియును, మిగుల సంతోషావహమును నగు ప్రవర్తనముచేత లోకానందకరుఁడగు సత్యవ్రతికి సంతసమెసంగునని భావము॥

క॥ ఋత శితతరశాణోత్తే ।
జిత సద్రసనాగ్ర ఖని విజృంభిత సంభా ।
షిత మణిసదలంకృతి చే । న ॥ ౫౧

౫౧ టీ॥ సత్యమనెడు మిక్కిలి వాడియైన సానలయందుఁ దరుమఁబడినట్టియు, మంచి నాలుక తుదయను గనిలోఁ బుట్టినట్టియు, మాటలనియెడు మణులచే రచియింపంబడిన మంచినగచేత సత్యవ్రతికి సంతసమెసంగు

నని యర్థము॥ అనఁగా మంచిగనిలోఁ బుట్టిసానలచే మెరుగు పెట్టబడిన రత్నాలంకారము వంటి సత్యముచే సంస్కరింపఁబడిన వాక్సమూహము గల వాఁడై సత్యవ్రతి సంతసించునని భావము॥ అలంకారము సావయవరూపకము

క॥ తత లోకాలోకాద్యు ।
న్నత భూధర పృథుల శిఖర నతిఁ తకీర్తిఁ ।
వ్రతతికి సుజ నాగ్రణికిన్ । స ॥ ౫౨

౫౨ టి॥ విశాలములయిన చక్రవాళము మొదలగు గొప్పపర్వతాగ్రములయందుఁ బ్రాకుచున్న కీర్తియనెడు లతలు కలిగినట్టియు సజ్జనులలో శ్రేష్ఠుఁడైనట్టియు సత్యవ్రతికి సంతసమెసంగును। భూమండలమందంతటను వ్యాపించిన యశస్సు గలవాఁడు గనుకనే సజ్జనాగ్రగణ్యుఁడని పేరునడసిన సత్యవ్రతికని భావము॥

క॥ పతిభక్తిఁ దేజరిల్లెడు నతివలు
సతులందుఁ బ్రేమహర్షోన్నతి శో
భితులును సుకృతులె యైనన్ । స ॥ ౫౩

౫౩ టి॥ పాతివ్రత్యముచేతఁ బ్రకాశించెడు స్త్రీలును, పతివ్రతలయిన స్వస్త్రీలయందు రాగాతిశయము గల పురుషులును పుణ్యాత్ములగుదురుగాని సత్యవ్రతివంటివారు కారని భావము॥

క॥ శ్రుతి పారపూతునకు స ।
ద్వ్రతములు పెక్కాచరించు వానికిని భువిన్ ।
క్రతు కర్తృత గలవానికి । ప ॥ ౫౪

౫౪ టి॥ వేదాధ్యయనముచేఁ బవిత్రుఁడైన వానికిని । మంచివ్రతములు చేయువానికిని । యజ్ఞాదిసత్కర్మలు చేయువానికిని। సత్యవ్రతికిని । భూమియందు నిత్యసంతోషముగలుగునని యన్వయము॥ తృతీయ తుల్య యోగితాలంకారమిందు వర్ణింపఁబడినది॥

క॥ అతసీ కుసుమచ్ఛాయా ।
ప్రీతి మానత నుప్రీపూజఁ బరులు ఋతమునే ।
వ్రీతముగఁ గొలుతురు గావున । స ॥ ౫౫

౫౫ టీ॥ అవిశేపుప్వవలెశ్యామల వర్ణము గల భగవంతుని నారాధించువారు సత్యమునే సేవింతురుగాన సత్యవ్రతికి నని సంబంధము॥

క॥ భృతకాధ్యాపకు లైనం ।
బతితాత్మకు లైన మద్యపరవశు లైనన్ ।
గతిఁ గన మూలము ఋతమన । స ॥ ౫౬

౫౬ టీ॥ జీతము పుచ్చుకొని వేదముచెప్పువారైనను, జాతిబాహ్యులయినను, మద్యపానముచేత మత్తత నొందినవారైనను సద్గతి నొందుటకు సత్యము కారణమనుచుండఁగా సత్యవ్రతికి సతతము సంతస మెసంగును॥

క॥ పితృ పతితనయుఁడు సత్య ।
వ్రత పరిపాలనము చేసివర్తింపుచు సం ।
తతహర్ష మొందెగావున । స ॥ ౫౭

౫౭ టీ॥ ధర్మరాజు సత్యమందు నియతమయిన బుద్ధిగలవాఁడై ప్రవర్తింపుచు నిత్యానందమొందెఁగాన సత్యవ్రతికి సంతసము నిత్యముగా వర్ధిల్లునని యర్థము॥

క॥ సతిని మృదుహేమ లతికా ।
కృతిని హరిశ్చంద్రనృపతి కీర్తిత యశుఁడై ।
ధృతివిడిచెఁ గాన ఋతమున । స ॥ ౫౮

౫౮ టీ॥ హరిశ్చంద్రమహారాజు, మెత్తని బంగారుతీగె వంటి శరీరము గలిగి పతివ్రతయయిన భార్యను సత్యకారణముగా ధైర్యవంతుఁడై విడిచెఁగాన సత్యవ్రతికి సంతసము నిత్యముగాఁ గలుగును॥

క॥ మితిలేని తిమిరముడుపుచుఁ ।
బ్రితిలేకఖ మార్గమందుఁ బధికుఁ డగుటకున్ ।
బుతము గతిగాన హరికిన్ । స ॥ ౫౯

౫౯ టి॥ హద్దులేని చీఁకటిని నశింపజేయుచు నుపమానములేక నిరాధారమయిన యాకాశమార్గమందు బాటసారి యగుటకు సూర్యునకు సత్యమే యాధారముగాన సత్యవ్రతికి సతతము సంతసమెసంగున్॥
శ్రు॥ సత్యేనాదిత్యోరోచతెదెవి అను నుపనిషత్తు ప్రమాణము॥

క॥ పృతనాసమేతుఁ డయ్యుం ।
బతనము నొందంగ వలసె భారతపతి తా ।
మతి నన్నృతమాడి గానన్ । స ॥ ౬౦

౬౦ టి॥ దుర్యోధనుఁడు తాను విశేష సైన్యముతోఁగూడికొనియున్నవాఁడైనను నసత్యవాది యగుటచేత నశింపనలసివచ్చెను గావున సత్యవ్రతము గలవాఁడు తెంపులేని సంతసమొందునని భావము॥

క॥ హతరాజుండగు రాముఁడు ।
క్షితితలమంతయును నిచ్చి క్షితిదేవునికై ।
బుతమున ముదితుఁడు గానన్ । స ॥ ౬౧

౬౧ టి॥ సమస్తమయిన రాజులను నశింపఁజేసి భూమండలాధిపతియయిన పరశురాముఁడు భూమండలమంతయును గశ్యపుఁడను బ్రాహ్మణునికి ధారవోసి సత్యవంతుఁడై సమ్మోదమునొందెగాన సత్యవ్రతికి సతతము సంతస మెసంగును॥

క॥ కృతయుగ త్రేతా ద్వాపర ।
గతులగు పూరుషులు సత్యకామత ఘనతా ।
మిత లాభులయిరి గావున । స ॥ ౬౨

౬౨ టీ॥ కృతయుగమందును త్రేతాయుగమందును ద్వాపర యుగ మందును నరిజేడు జనులు సత్యాసక్తి గలవారై గొప్పకోరికలు గలవారై లాభములనొందిరి గావున సత్యవ్రతికి సంతస మెసంగునని యర్థము॥

క॥ ఋతు సమయమందు సముదం।
చిత సుమతతివోలె ధరణి శిష్టమనమునన్ ।
ఋతము ద్భవించుఁగానన్ । స ॥ ౬౩

౬౩ టీ॥ వసంత ఋతుకాలమందు మంచి పువ్వులు పూచునట్లు భూలోకమందు శిష్టజనులమనమునందు సత్యముతనంతన పుట్టును గాన సత్యవ్రతికి సంతస మెసంగునని యర్థము॥ ఉపమ॥

క॥ ధృతిమణినిడి వసుదేవుఁడు ।
సుతమట్కం బుగ్రసేన సుతునకు నృతికై ।
ఋతనియతి నిచ్చెఁ గానన్ । స ॥ ౬౪

౬౪ టీ॥ వసుదేవుఁడు మనసునందు ధైర్యము కలిగి తన యార్గురు కొమాళ్ళను క్రమముగాఁ గంసునకు సత్యమందు నిలుకడగలవాఁడై చంపు టకిచ్చెను గాన సత్యవ్రతికి సంతస మెసంగును॥ దేవకి యష్టమ గర్భము కంసుని జంపునని యశరీరవాణి పలుకునపుడు దేవకిం జంపుటకుఁ గంసుఁడు ప్రయత్నింప వసుదేవుఁడు దీని సంతానమును జంపుమని చెప్పి పిమ్మటసత్యముతప్పక వరుసగా నార్గురు పుత్రులనిచ్చెననిభాగవతకథ నిచటస్మరించునది

క॥ కుతుకమది నెప్ప డనృతం ।
బతుకక సత్యంబు కతన నద్భుత మొదవన్ ।
నుతికెక్కుఁ గాన్పధీరుఁడు । స ॥ ౬౫

౬౫ టీ॥ ధీరుఁడువాక్కునందుఁ గానిమనసునందుఁ గానియెప్పుడును నసత్య సంబంధము కలుగనీక సత్యమూలముగా నచ్చెరువుపుట్టునట్లు ప్రతిష్ఠ నొందును గాఁబట్టి సత్యవ్రతికి సంతోషము కలుగును॥

క॥ అతలస్థితుఁడైన మహా ।
దితితటంబున నున్నఁ గాచుఁ దేవలరంగా ।
హితమైసత్యముగావున । స ॥ ౬౬

౬౬ టీ॥ పాతాళమందుఁబడినను బర్వతాగ్రమందుఁ గూలినను మనుజుని సత్యము మిత్రమై ప్రకాశము కలుగునట్లు కాపాడును గాన సత్యవ్రతికి సతతము సంతసమెసంగునని భావము॥

క॥ అతివాదులు నతిభోగులు ।
నతిసుందర తనులు నాశ్రితావనరతులున్ ।
హితముబుధితమందురిగాన । స ॥ ౬౭

౬౭ టీ॥ అతిశయసంగము చేయువారును మిగుల భోగములననుభవించెడివారును మిగుల సౌందర్యము గలవారును ఆశ్రితపోషణమందనురాగము గలవారును మొదలుగాగల యన్నిరకములబుద్ధిగలవారును సత్యము మంచిగుణమని చెప్పెదరు గాన సత్యవ్రతికి సంతస మెసంగునని భావము॥

క॥ పతగేంద్రవాహంనారూ ।
ఢతఁ గను మత్త్యుఁడు మహిదృఢవ్రతుఁడగుచున్ ।
బుత మెదనమ్మినఁ గావున । స ॥ ౬౮

౬౮ టీ॥ లోకమందు జనుఁడు స్థిరబుద్ధిగలవాఁడై సత్యమును మనస్సునందు నమ్మినయెడల గరుడవాహనా రూఢుడగును । అనఁగా శ్రీమన్నారాయణుని సారూప్యముక్తిని బొందును గాన సత్యవ్రతికి సంతస మెసంగునని యర్థము॥ శ్రు॥సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ । అనెడు నుపనిషత్ప్రమాణమువలన బ్రహ్మస్వరూపుడగునని భావము॥

క॥ కతిపయ కాలము గడువన్ ।
గతులగుచుండంగ భువనకర్తలు సత్యం ।
బతివాహికాదు గానన్ । స ॥ ౧౯

౧౯ టీ॥ కొన్నాళ్ళు కాఁగాఁగా సృష్టికర్తలయిన బ్రహ్మాదులు నశింపఁగా మహాప్రళయమందు నాశము లేక నిలుచునది సత్యమే కాన సత్యవ్రతికి నిత్యానందముగలుగునని భావము॥ ఈయర్థమునకు । సత్యంపరం పరగ్ం సత్యమ్ । అను శ్రుతి ప్రమాణము॥

క॥ అతిరిక్తమెద్ది సుగుణం ।
బతులంబేయది జగత్త్రయాంతరమున సం ।
గతమేది ఋతము కంటెన్ । స ॥ ౨౦

౨౦ టీ॥ సత్యము కంటె నితరమయిన సుగుణము మఱియొకటి లేదు । మూఁడులోకములయందును సత్యముకంటె నసమానవస్తువు మఱియొకటిలేదు । సత్యము కంటె ననుకూలమయినది మఱియేదియును లేదు కాబట్టి సత్యవ్రతికి సంతసమెసంగునని యాన్వయము ॥

క॥ పితృపతి భయమింతయులే ।
దుఱిగన్మనమందు సత్యధుర్యము నిలుపంగన్ ।
వ్రతమ్ముగ మనుజుఁడు గానన్ । స ॥ ౨౧

౨౧ టీ॥ మనుజుఁడు నియమముతోఁ జక్కఁగా మనసునందు సత్యాతిశయములునిలువఁగా యమునివలనఁ గలిగెడు నరకాదుల వలన భయము కొంచెమయినను గలుగదు కాబట్టి సత్యవ్రతికి సంతసమతిశయించునని యర్థము ॥

క॥ ఋతము రసనాగ్రసీమన్ ।
మితితప్పి యెలర్ప మిగుల మిథ్యావాదో ।
జ్ఝిత చిత్తమొప్పు వానికి । స ॥ ౨౨

౨౨ టీ॥ సత్యము నాలుక చివరను మిగుల నతిశయించి యొప్పఁగా నసత్యవాదములనలన విడువఁబడిన మనస్సుచే వెలిగెడు సత్యవ్రతునకు సతతము సంతసమెసంగునని యన్వయము॥

క॥ పతనము లేకుండిన స ।
ద్గతిఁ గోరెడు మనుజుఁ డితరకథ లెన్నక సా ।
కతమునఁ గొనఁ జేను ఋతమని । స ॥ ౨౩

౨౩ టీ॥ నాశములేని యుత్తమగతిని గోరుచున్న మనుష్యుఁడు నిరర్థకములయిన యితర చరిత్రములయందు బుద్ధినిలుపక యనురాగముతో సత్యము నాశ్రయింపవలయునని సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము॥

క॥ క్షితిఁ గోవు నర్థ మనియెడు ।
నతను క్షీరరంబు సత్యమ్మానుట వహూఁబుల్ ।
పితుకుచు నెగడిరి గాన౯ । స ॥ ౨౪

౨౪ టీ॥ వర్తమాన భూపతులగు నింగ్లీషు దొరలు సత్యము నాశ్రయించుటచేతనే భూమియనెడు గోవును ధనమనియెడు బహుక్షీరములను బితుకుచు నానందింపుచున్నారు గాన సత్యవ్రతికి సతతము సంతసమెసంగున ని యర్థము॥

క॥ అతిచిత్రకార్యకరణా ।
హితబుద్ధి యొలర్పఁ సత్యహీనత లేకీ ।
క్షితి నేలు దొరలకుం బలె । స ॥ ౨౫

౨౫ టీ॥ మిగుల చమత్కారమైన పనులఁ జేయుట యందలి నేర్పతిశయించుచుండఁగా సత్యలోపము లేకుండ నీభూమండలాధిపత్యము చేయుచుండెడు దొరలకువలెను సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥ ఇందలంకార ముపమ॥ మీదిపద్యమందు సావయవరూపకాలంకారము॥

క॥ మతినూలుకొలిపిసత్యము ।
హితమేక్షితికిఁ రచింపఁజేప్పినతకరులీ ।
కుతలాధీశులకుంబలె । స ॥ ౨౬

౨౬ టి॥ సత్యమును మనమందు సరిపుచ్చి భూమియందుఁగల జనులకు మేలేకల్పించుచుఁ గోరికలను నెఱవేర్చుచుండెడు నీభూమండలాధిపతులకు వలె సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము ॥

క॥ కుతలముచోరానీకా ।
యతపీడాకరముగాకహర్షము నొందఁ ।
క్షితినేలుదొరలకుంబలె । స ॥ ౨౭

౨౭ టి॥ భూమండలము దొంగలమూకవలనఁ గలిగిన విశేషబాధలం బొరయక సంతోషించునటుల భూమినేలుచుండెడు దొరలకువలె సత్యవ్రతికి సంతసమెసంగును ॥

క॥ హతచేతస్కులుగాకవ ।
హితమతిసత్యంబునిలుప హేతువులగునీ ।
క్షితినాథోత్తములకువలె । స ॥ ౨౮

౨౮ టీ॥ బుద్ధిమాంద్యములేక చురుకైన తెలివితో సత్యము నడిఁపించుటకు హేతుభూతులయిన యీరాజశ్రేష్ఠులకువలె సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము ॥

క॥ కృతిరచనానృతవచనా ।
మృతవచనాయత్త చిత్తులిలనాంగ్లుల్ న ।
త్యృత నొడయలు గావున మది । స ॥ ౨౯

౭౯ టీ॥ ఇంగ్లీషుదొరలు సత్యముచేతఁ జమత్కారమైన పనులుచేయుటయందును అసత్యమును నశింపఁజేయుట యందును అమృతమువంటి మాటలాడుటయందును అధీనమైన బుద్ధిగలవారై యీభూమండలమునకు నేలికలయిరి గాన సత్యవ్రతికి సంతసమొసంగునని యన్వయము ॥ ఇందనుప్రాసమనెడు శబ్దాలంకారము ॥

క॥ మతమున సత్యము విడువక ।
యతిరాగము గొనుచు జనుల నల్లనఁ బ్రోవన్ ।
చతురులగు హూణులకు వలె । స ॥ ౮౦

౮౦ టీ॥ మనసునందు సత్యధర్మమును దిగనాడక మిగుల ననురాగము సంపాదించుకొనుచుఁ బ్రజలను స్వల్పోపాయముగాఁ బాలించుటయందు వెరవుగల యింగ్లీషుదొరలకు వలె సత్యవ్రతికి సతతము సంతసమొసంగు ॥

క॥ వితతాజాండకటాహ ।
ప్రతనోద్భవనా వనాంతభద్రము కుందా ।
కృతి సాక్షాత్కారము గన । స ॥ ౮౧

౮౧ టీ॥ విశాలమయిన బ్రహ్మాండ కటాహముయొక్క ప్రపంచోత్పత్తి స్థితి నాశములయందు జాగరూకుఁడైన పరమాత్మ సంబంధమయిన రూపసాక్షాత్కారమును పొందెనేని సత్యవ్రతికి సంతసము గలుగునని యర్థము ॥

క॥ పతిహృదయంబున మెలఁగుచు ।
సతీశిరోరత్న మనఁగఁ దను రమయాత్మ ।
శ్రిత సదనంబున మెలఁగన్ । స ॥ ౮౨

౨౨ టీ॥ భర్త యనుమతి ప్రకారము సంచరించుచుఁ (వక్షస్థలమందు
నియును) పతివ్రతాశిరోమణియనఁ దగినలక్ష్మీదేవి సత్యమహిమచేఁ దనయిం
టమెలఁగుచుండఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని భావము॥

క॥ ప్రితనగ్రంధ విచారణ ।
మతులై యితరోపకరణ మాన్యులునై భూ ।
నుతులగుట సత్యమున నవ । న । ౨౩

౨౩ టీ॥ పురాణగ్రంథములయొక్క విచారణతోఁగూడిన బుద్ధి గల
వారై పరోపకారముచేఁ బూజింపఁదగినవారై జనులచే నుతింపబడుట సత్య
ముచేతనే యనఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥

క॥ నుతిపాత్రులు గతకల్మషు ।
లతిమాత్రాదరణ తత్పరాత్ములు నగుచుఁ ।
ఋత మెదవిడువరు గావున । స ॥ ౨౪

౨౪ టీ॥ స్తోత్రమునకు నర్హులును మిగుల దయాస్వరూపములు గల
వారును నగుచు మనమునందు సత్యము నెప్పుడును విడువరు సుజనులని య
ధ్యాహారముగాన సత్యవ్రతికి సంతసమెసంగునని యన్వయము॥

క॥ హితబోధ సేయు జనులును ।
హృతకిల్బిషులైనవారు హృద్యగుణాఢ్యుల్ ।
శ్రుతిఁ జొచ్చెద రిదిగావున । స ॥ ౨౫

౨౫ టీ॥ మంచి మార్గమునుపదేశించువారును పాపములను హరించు
వారును మనోహరమైన సుగుణములచే నిండియున్నవారును సత్యము నే విను
టయందాసక్తి కలిగియుందురు । సత్యమంత మంచిదని భావము । కాబట్టి
సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము ॥

క॥ వితతోర్ధ్వలోక హేతువు ।
కుతలంబున జనులకెల్లఁ గోరిన గుణమౌ ।
ధృతినిచ్చు ఋతముగావున । స ॥ ౮౬

౮౬ టి॥ సత్యము విస్తారమయిన పుణ్యలోకములకుఁ గారణమయిన
ది । భూలోకమందుండెడు జనుల కందరికినిఁ గోరఁదగినదియును । స్థైర్యము
నిచ్చునదియును గాన సత్యవ్రతికి సంతసమొసంగునని యర్థము ॥

క॥ కుతలమింలోపల గుణసం ।
హతిచేఁ బ్రభవించువారు నతిధీయుతులున్ ।
ఋతమున సుగతులు గాంచన్ । స ॥ ౮౭

౮౭ టి॥ భూమండలమందు సుగుణసంపదచేత జన్మించువారును ।
మిగుల జ్ఞానవంతులును సత్యముచేతనే సద్గతి నొందెదరు గాన సత్యవ్రతికి
సంతసమొసంగునని యర్థము ॥

క॥ యతిరాజ రాజిరాజ ।
త్ప్రతిపోనుష్ఠాన గరిమ పరమాద్భుత మూ ।
న్నృతమహిమకీడు కాదన । స ॥ ౮౮

౮౮ టి॥ యతిశ్రేష్ఠులసమూహముయొక్క తపోనియమ సంబంధమ
యిన గొప్ప దనము మిగుల నాశ్చర్యకరమయిన సత్యమహిమకు సమానమ
కాదనుచుండగా సత్యవ్రతికి సంతసమొసంగునని యర్థము॥

క॥ ఋతనిష్ఠాగరిమ మహా ।
ద్భుత చారిత్రుండు నూతపుత్రుండు శచీ ।
పతికిఁ దనుకృత్తినిడె నన । స ॥

౯౯ టీ॥ సత్యమందలినియమ మహిమచే మిగుల వింతయయిన చారిత్రముగల కర్ణుఁడు కపటబ్రాహ్మణరూపముతో నచ్చియాచింపగా దేవేంద్రునకుఁ దనశరీరచర్మమును నిచ్చెను అనెడు వాడుక కలిగి యుండఁగా సత్యవ్రతునకు సంతసమెసంగునని యర్థము॥

క॥ మతిమంతులైన యోస్నే।
హితులారా సత్యమెపుడు హేయముకాదు।
న్నతిఁగోరి నిలుపుఁడెద నిది। స॥ ౧౦౦

౧౦౦ టీ॥ సత్యవ్రతికి సతతము సంతసమెసంగుఁగాన బుద్ధిమంతులయిన యోస్నేహితులారా సత్యమెపుడును విడువదగినది కాదు గౌరవమునుగోరి మనస్సునందు సత్యమును నిలుపుడని హితబోధ॥

క॥ మితిమీరిన యిక్కట్టుల
మతిధృతిచెడినన్ వివేక మహితులు మహిసూ।
నృత గతివిడువరనన్మది। స॥ ౧౦౧

౧౦౧ టీ॥ హద్దు మించిన యాపద్దలచేత మనస్సునందు ధైర్యము చెడినప్పటికిని జ్ఞానముచేఁ బూజ్యులగువారులోకమందు సత్యమార్గమునువిడువరనఁగా సత్యవ్రతికి మనమునందు సతతము సంతసమెసంగునని యర్థము॥

క॥ యతిరహిత పద్యముగతిన్
శ్రుతిహీనతఁ గన్నగీతసూక్తియువలె సూ
నృత శూన్యోక్తి వెలుగదన। స॥ ౧౦౨

౧౦౨ టీ॥ యతిలేని పద్యమువలెను - శ్రుతిలేని సంగీత వచనమువలెను సత్యములేని మాట ప్రకాశింపదనఁగా సత్యవ్రతికి సంతసమెసంగునని యర్థము॥ ఇందుపమాలంకారము॥

క॥ అతిపూత పూషవాట్సం ।
తతిచంద్రులు సత్యధర్మధను లీధరణీ ।
పతులగుచు హర్ష మొందఁగ । స ॥ ౯౩

౯౩ టీ॥ సత్యరూపమయిన ధర్మము ధనముగాఁ గలిగిన వారై మిగు లఁ బవిత్రమయిన పూషవాడ్వంశమునందుఁ జంద్రులవలె నవతరించిన మహారాజులీ భూమండలమునకుఁ బ్రభువులగుచు సంతోషమును బొందుచుం డఁగా సత్యవ్రతికి సంతతము సంతసమతిశయించునని భావము॥

క॥ క్షితిరాడ్జయప్రదాత్రీ।
స్మితజితనవచంద్రికా విచిత్ర చరిత్రా ।
కృతినాయకునకుఁ గాళీ । స ॥ ౯౪

౯౪ టీ॥ అవతారిక । మంగళాదీనిమంగళమధ్యాని మంగళాం తాని శాస్త్రాణి ప్రథంతే అను భాష్యకారవచనమును బట్టియిచటఁ గృతినాయకు లైన శ్రీశ్రీశ్రీ ఆనందగజపతి మహారాజా వారికభ్యుదయపరం పరాభి వృద్ధిగాఁ గవియిష్టదేవతా ప్రార్థన చేయుచున్నాడు॥ ఉపాసకులైన మ హారాజులకు జయములు గలుగఁజేయుచున్నట్టియు చిరునగవుచే నోడింపఁబడి న క్రొన్నెల మెరుంగుగలిగినట్టియు చిత్రచరిత్రముగల శ్రీదుర్గాదేవి సత్యమే వ్రతముగాఁ గలిగినట్టియు సత్యవ్రతి శతకమునకు నాయకులైనట్టియు శ్రీమదానంద గజపతి మహారాజావారికి నవిచ్ఛిన్నమయిన యానందము వృద్ధి పొందుఁగాక॥ అని ఆశీరర్థకమందు క్రియాపదము॥ సత్యవ్రతికి అను పదము శ్రీమదానందగజపతి మహారాజావారికి యోగరూఢముగా నుత్తర పద్యములయందుఁ గవివాడుకఁ జేయుచున్నాడని యెఱుంగునది॥

క॥ జితరిపు పురవర భస్మీ ।
కృతరతిరాజాకరింద్రి కృత్యంశుక భూ ।
పతి కానంద గజపతికి । స ॥ ౯౪

౯౪ టి॥ జయింపఁబడిన శత్రుపట్టణములు గలిగినట్టియు బూడిదె
గాఁ జేయఁబడిన మన్మథుఁడు గలిగినట్టియు గజచర్మము వస్త్రముగాఁ గలి
గినట్టి యోమృత్యుంజయమూర్తి సత్యవ్రతియయిన శ్రీమదానంద గజపతి
మహారాజా వారికి సతతము సంతసమతిశయించుఁగాక॥

క॥ ప్రతిఘాదూరున కతిపం ।
డితునకునానంద మేదినీకాంతునకుఁ ।
బ్రతిమా రహిత విభూతికి । స ॥ ౯౬

౯౬ టి॥ కోపములేనివారును మిగుల పాండిత్యము గలవారును సా
టిలేన్ని యైశ్వర్యముగలవారును సత్యవ్రతముగలవారునగు శ్రీమదానందగజ
పతి మహారాజావారికి నిరంతరానంద మతిశయించుఁగాక॥

క॥ ప్రతికృతి రహితశరీర ।
ద్యుతి జాలవిచాలితాత్మయోన్యానంద ।
క్షితిపాలాగ్రణికి నమది । స ॥ ౯౭

౯౭ టి॥ సత్యవ్రతము గలవారును సాటిలేని తమ శరీరకాంతి చేతఁ
ద్రూలఁగొట్టఁబడిన మన్మథుఁడు గలవారునగు శ్రీమదానంద గజపతి మహారా
జావారికి సతతము సంతస మతిశయించుఁగాక ॥

కం॥ అతినర్జనాధరీకృత
క్రతుభుగ్గో శిబి దధీచి కర్ణానంద
క్షితిపాలాగ్రణికి నమ్ముది ॥ స ॥ ౯౮

౯౮ టీ॥ సత్యవ్రతముగలవారును త్యాగముచేతఁ దిరస్కరింపఁబడిన కామధేనువు । శిబిచక్రవర్తి । దధీచిమహాముని కర్ణుఁడును గలవారునగు శ్రీమదానంద గజపతి మహారాజావారికి మనమునందు సతతము సంతసమతిశయించుఁగాక ॥

కం॥ అతిశయిత వీర్యదూరీ
కృత హర్యక్ష ప్రతాపకృత్యానంద ।
క్షితిపాలాగ్రణికి నమ్ముది । స ॥ ౯౯

౯౯ టీ॥ సత్యవ్రతము గలవారును । మిగుల గొప్పదియగు తమప్రతాపముచేత దూరముగాఁ దరుమఁబడిన సింహపరాక్రమ కృత్యముగలవారునగు శ్రీమదానంద గజపతి మహారాజావారికి మనమునందు సతతము సంతసమతిశయించుఁగాక ॥

కం॥ నతభూతల నాథోత్తమ ।
ధృతపాదాబ్జాత యుగళ దీప్తానంద ।
క్షితిపాలాగ్రణికి నమ్ముది । స ॥ ౧౦౦

౧౦౦ టీ॥ సత్యవ్రతము గలవారును । నమ్రులయిన రాజశ్రేష్ఠులచేతను ధరింపఁబడిన పాదపద్మ ద్వంద్వముచేతఁ బ్రకాశించువారునగు శ్రీ శ్రీ శ్రీ మదానంద గజపతి మహారాజావారి మనమందు సతతము సంతసమతిశయించుఁగాక ॥ శ్రీ శ్రీ శ్రీ

॥ శ్రీరస్తు ॥

# ధశావతార పద్యములు

క॥ చతురాననుఁడు పఠించెడు !
శ్రుతిసంహతిఁ గొనుచుఁ జనినసోమక దనుజున్ ।
మృతుఁజేసిన మత్స్యేశ్వర ।స ౧౦౧

క॥ దితిసూను వ్యూహము న ।
ద్దితియాత్మ తనూజ కోటిద్వీపిఁ దరువన్ ।
ధృతిగిరిఁ దాల్చిన కూర్మము ॥ స ॥ ౧౦౨

క॥ క్షితితలము చాపఁజుట్టిన ।
గతిఁజుట్టుము బోవు నస్సురఁగ్రక్కసఁ గొనుచున్
హతుఁజేసి నట్టిఘోణీ । స ॥ ౧౦౩

క॥ ప్రతిఘంబున హరిదూరుచు ।
మతిమాలి చరించు క్రూరమనుజాశనునిన్ ॥
హతిఁజేసి నట్టినృహరీ । స ॥ ౧౦౪

క॥ క్రతుభుక్స్తోమ మదల్చుచు ।
వితమరియై విర్రవీగువేదురు బలిజీ ।
వితము గొనిపట్టి వామన । స ॥ ౧౦౫

క॥ కృతవీర్యసూను బాహా ।
లతికోత్కర్తన మహోగ్ర లాలితధారా
చిత పరశుపాణి భార్గవ । స ॥

క॥ రతిరాజ సుందరాంగా ।
సితపద్మ దళాయతాక్ష సేవక జనతా
పిత నైజధామ రామా । స ॥ ౧౦౭

క॥ శ్రుతియుగళ విచల దలకాం ।
కిత కుండలయుగళ శీతకిరణాబ్జ ముఖా
పతగపతి వాహ కృపా ॥ స ॥ ౧౦౮

క॥ మతిబోధింపుచు మౌన ।
వ్రితమవలంబితము చేసి వత్కలి ధరపై ।
మెతకరి వయ్యెడిబౌద్ధుఁడ ॥ స ॥ ౧౦౯

క॥ ప్రతినరయోనిరరేచి తురక్కల ।
కృతి నుత్పాటితము చేసి కృత్యము నడుపన్ ।
క్షితిఁబుట్టి నట్టికల్కీ । స ॥ ౧౧౦

క॥ శతకము సత్యవ్రతి సం।
గతమిది భగవత్కులీన కవిరామాఖ్య ।
క్షితిదేవరచితమై శ్రీ
పతికానంద గజపతికిఁ బాత్రంబయ్యెన్ । ౧౧౧